ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

# ఎన్.కె.బాబు కథా సంకలనాలు : గ్రామీణ జీవన చిత్రణ

**పరిశోధకుడి పేరు : గిరిబాబు దుప్పట్ల**
పరిశోధనా కోర్స్ : పి.హెచ్.డి
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, ఎచ్చెర్ల, శ్రీకాకుళం

**పర్యవేక్షకులు( గైడ్) పేరు: డాక్టర్ కె. జ్యోతిలక్ష్మి**
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ,శ్రీకాకుళం
డా.బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఎచ్చెర్ల శ్రీకాకుళం

Received: 10/07/2026
Article Accepted: 10/08/2026
Published Online: 14/08/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.3.84

**వ్యాస సంగ్రహం:** ఏ భాషా వ్యవహర్తకైనా కథ అంటే చాలా ఆసక్తి ఉంటుంది. తెలుగులో కథా మూలాలు బలంగా ఉన్నాయి. తెలుగు సాహిత్య ప్రక్రియలలో కథకు చాలా ప్రాధాన్యం ఉన్నదని చెప్పవచ్చు. కదా సాహిత్యాన్ని విస్తరింప చేయడానికి అనేక కథలు వెలుపడ్డాయి. ఈ నేపథ్యంలో వివిధ రచయితలు రచించిన భిన్న కథలను తెలుగు సాహిత్య లోకానికి అందించాలనే ఉద్దేశంతో ఎన్. కె బాబు (నిడగంటి కృష్ణబాబు) సంపాదకత్వంలో కథా సంకలనాలు వెలుపడ్డాయి. వ ఈ కథ సంకలనాలల్లో గ్రామీణ జీవన చిత్రణను విశ్లేషించడం ఈ పరిశోధన ముఖ్య ఉద్దేశము. ఈ కథల్లో గ్రామీణ జీవితంలోని ఆప్యాయతలు, కలుపుగోలుతనము, శారీరక శ్రమ కలహాలు మొదలగునవి గుణాత్మక విశ్లేషణ పద్ధతిలో లోతుగా పరిశీలించడం జరిగింది. ఈ పరిశోధన గ్రామీణుల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించడానికి, వారి జీవన విధానంపై చక్కని అవగాహన కలిగించడానికి దోహదపడుతున్నదని ఆశిస్తున్నాను.

**ముఖ్య పదాలు**: వేరుముక్క, సానుభూతి, గోరింటాకు, మలుపులు శ్రావణ మేఘాలు, జీవనయానం, మొండితనం.

**1.ఉపోద్ఘాతం**: ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కథకు విశేషాదరణ ఉంది. కథలు చదవడం వలన పఠనాశక్తి కలుగుతుంది. లోకజ్ఞానము,మానసిక ఆనందం, సాహిత్యాభిరుచి అందించడానికి వివిధ కథలను

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

సేకరించి అనేక కథా సంకలనాలు ప్రచురింపబడ్డాయి.ఈ నేపథ్యంలో ఎన్. కె.బాబు( నిడగంటి క్రిష్ణ బాబు)సంపాదకత్వంలో కథా సంకలనాలు విలువడ్డాయి. ఈ కథా సంకలనాలలో గ్రామీణ జీవన చిత్రణను విశ్లేషించడమే ఈ పరిశోధన ఉద్దేశం.

**2.ఎన్.కె. బాబు కథా సంకలనాలు**: వివిధ రచయితల నుండి భిన్న ఇతివృత్తములు గల కథలను సేకరించి, సంపాదకత్వం వహించి కథా సంకలనాలు ప్రచురించారు. కథా సౌరభాలు, కథా పరిమళాలు, కథా కుసుమాలు, కథా లోగిలి,కథా పున్నమి మొదలగునవి ముఖ్యమైనవి.

**3. గ్రామీణ జీవన చిత్రణ**

గ్రామీణులు అనగా పల్లెటూరులో నివసించేవారు. వీరిలో శారీరక శ్రమ ఎక్కువగా ఉంటుంది. కలుపుగోలుతనము, ఆప్యాయతలు అలకలు, అమాయకత్వము, పచ్చని పంట పొలాలు, మొదలగు అంశాలతో కూడిన గ్రామీణ జీవన విధానము ఎన్.కె.బాబు కదా సంకలనాలలో విశ్లేషించబడింది.

**3.1.వేరు ముక్క కథ**

వేరుముక్క కథను రావాడ శ్యామల రచించారు. ఈ కథ ఎన్.కె.
బాబు సంపాదకత్వం వహించిన "కథాకసుమాలు" కథా సంకలనంలో ప్రచురించబడింది.

3.1.1ప్రధాన పాత్రలు

లలిత

నానమ్మ

3.1.2 విశ్లేషణ

లలిత వయసు 50 సంవత్సరాలు. ఉదయం పని అంతా పూర్తి చేసుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఒక ముసలాయన బుట్టల బొమ్మను అమ్మడానికి తెచ్చాడు. అందులో చెక్కతో చేసిన కుంకుమ భరిణ కొని ఇంటికి తీసుకువచ్చింది. లలిత ఆ కుంకుమ భరిణను చూస్తూ తన బాల్యంలోనికి వెళ్ళిపోయింది.

అప్పుడు లలిత నాలుగో తరగతి తన చెల్లి మూడో తరగతి చదువుతున్నారు. తండ్రి ఆర్మీ ఉద్యోగి. అస్సాం ట్రాన్స్ఫర్ అయ్యాడు కాబట్టి కుటుంబాన్ని ఊరిలో విడిచిపెట్టి అస్సాం వెళ్లిపోయాడు. ఊరిలో లలిత,చెల్లి, అమ్మ, నాన్నమ్మ మొత్తం నలుగురు ఉండేవారు. లలిత వాళ్ళ నాన్నమ్మది వింత మనస్తత్వము. తన భర్త చనిపోవడంతో రైల్వే పెన్షన్ 300 రూపాయలు అందేది. నానమ్మ డబ్బులు జాగ్రత్తగా ఖర్చు పెట్టేది. ఒక రోజు సాయంత్రం పాఠశాల నుండి లలిత, చెల్లి వస్తుండగా వాళ్ళ నాయనమ్మ

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

కోయవాడితో మాట్లాడుతూ చనిపోవడానికి ఏదైనా మందు ఇవ్వమని అడిగింది .నీకేం దర్జాగా ఉన్నావు అంత కష్టం ఏమి వచ్చింది అని సానుభూతితో అన్నాడు.

"ఏం చెప్పను నాయనా.... నా మాట చెల్లదు. అంతా కోడలు పెద్దరికమే" (పుట 193) అని నానమ్మ చెప్పింది. అమ్మ మీద కోపంతో అలా నాన్నమ్మ చెప్పిందని లలిత మనసులో అనుకుంది. కోయవాడు సంచిలో చేయి పెట్టి మూడు అంగుళాలు పొడవున్న వేరుముక్క ఇచ్చి నీళ్ళు కలిపి తాగితే చక్కగా నిద్రలోనే చచ్చిపోతావ్ అన్నాడు. నాన్నమ్మ వేరుముక్కని చెక్కతో చేసిన కుంకుమ భరిణలో పెట్టింది. చీకటి పడిపోయింది ఇంకా నాన్నమ్మ మందు తాగదు ఏమి అని లలితకు అనుమానం వచ్చింది. అందరూ పడుకున్నాక నాన్నమ్మ మందు తాగుతుందని లలిత భావించింది.

" నేనైతే హోం వర్క్ చేయలేదు. నాన్నమ్మ చచ్చిపోతే రేపు స్కూల్ కి ఎలాగూ వెళ్ళము. ఇంకెందుకు హోం వర్క్ వేస్ట్" అని రాయలేదు(పుట 194 )తెల్లవారి లేచిన వెంటనే నానమ్మను చూసింది. నాన్నమ్మ మంచం మీద లేదు. కుంకుమ భరణి తీసి చూసింది లలిత.అందులో వేరు ముక్క ఉన్నది .నాన్నమ్మ చచ్చిపోలేదు. లలిత నిరాశపడింది. లలిత స్కూల్ కి వెళ్ళింది. వాళ్ళ నాన్నమ్మ చనిపోతుందనే కబురు వస్తే అందరూ తనను జాలిగా చూస్తారని, తన స్నేహితులు కూడా ఇలాంటి సందర్భంలో సెలవులు పెడతారు తనకు ఇలాంటి అవకాశం వస్తుందేమో నాన్నమ్మ మధ్యాహ్నం చచ్చిపోతుందేమో అని లలిత ఆత్రుతగా ఎదురు చూసింది. అప్పటి ఇంటికి వచ్చి చూసి చూసేసరికి నాన్నమ్మ చనిపోలేదు. సాయంత్రం కూడా చనిపోలేదు. మరుసటి రోజు ఆదివారం ఉదయం నానమ్మ వేడి నీళ్లతో స్నానం చేసి ఇస్త్రీ చీర కట్టుకుని అరుగు మీద ఎండలో కూర్చుంది.అమ్మ వేడి అన్నం పెడితే తిన్నది. నన్ను బజారుకు తీసుకువెళ్లి పిత్త పరిగెలు బేరమాడి తీసుకుంది. నాన్నమ్మ పిత్త పరిగెల పులుసు తిని తృప్తిగా చచ్చిపోతుంది. అంటే ఈరోజు చచ్చిపోవడం ఖాయం అని మనసులో లలిత గట్టిగా అనుకుంది. శ్రావణ ఆషాడ మాషాల్లో నానమ్మ అందరికీ గోరింటాకు పంచేది కాబట్టి నాన్నమ్మ గోరింటాకు రుబ్బి నాకు చెల్లెలికి పెట్టింది. అమ్మకు పెట్టుకోమని కొంత ఉంచింది. రాత్రి భోజనాలు అయ్యాయి అమ్మకు పనులు చేయడంలో సాయం చేసింది. నాన్నమ్మ చచ్చిపోయేముందు మంచి పనులు చేసింది కచ్చితంగా స్వర్గానికి వెళుతుందని లలిత ఆలోచించింది. ఇంకో రెండు రోజుల తరువాత భరణిలోని వేరు ముక్క అలాగే ఉంది. లలితకు కోపం వచ్చి నానమ్మ ఈ వేరుముక్క తినవా అని అడిగింది. నానమ్మకు కోపం వచ్చింది. ఆరోజు సాయంత్రం స్కూల్ నుంచి వచ్చిన లలిత కుంకుమ భరణి లోని వేరు ముక్కను చూడగా అది లేదు. "అమ్మయ్య.... ఇప్పటికైనా తిన్నాదన్న మాట. ఒక వైపు సంతోషం.....మరొకవైపు ఆందోళన (పుట 198) నాన్నమ్మ ఏదని అమ్మను అడిగాను.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

మధ్యాహ్నం అన్నం తిని బయటికి వెళ్లిందని అమ్మ చెప్పింది. వెతకడానికి లలిత బయలుదేరింది. సందులో నుంచి ఎదురుగా టీ తాగడానికి ఇంటికి నాన్నమ్మ వచ్చింది. నాన్నమ్మ వేరు ముక్క ఏది అని లలిత కోపంగా అడిగింది. నాకు తెలియదని సమాధానం ఇచ్చింది. చెల్లిని అడుగుగా వేరు ముక్కను అమ్మ పారేసిందని చెప్పింది. లలిత నిరాశ పడింది.

ఇప్పుడు లలిత వర్తమానం లోకి వచ్చింది.ఆ చెక్కతో చేసిన కుంకుమ భరణి చూస్తూ తన బాల్యంలోని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నది. నాన్నమ్మ అమ్మను బెదిరించడానికి అలా చేసిందని తాను తన బాల్యంలో అర్థం చేసుకోలేకపోయానని నవ్వుకుంది. తన కూతురులో నాన్నమ్మ లక్షణాలు చూసి లలిత మురిసిపోయింది.

ఈ కథలో గ్రామీణ జీవితంలోని అంశాలను బాగా విశ్లేషించడం జరిగింది

**3.2 దోషి కథలో ప్రతిబింబించే గ్రామీణ జీవితము:**

ఈ కథను చల్లపిల్ల శ్యామల రచించారు ఎన్ కే బాబు సంపాదకత్వంలో ఎన్ కె పబ్లికేషన్స్ పేరుతో కథా సౌరభాలు అనే కథా సంకలనంలో ఈ కథ పరిచరించబడింది

3.2.1 ప్రధాన పాత్రలు

సింహాచలము

రచయిత (సగటు మనిషి)

3.2.2 విశ్లేషణ:

సింహాచలం రైతు. మొండి మనిషి. పాల వ్యాపారం చేస్తూ ఉంటాడు. సింహాచలము లేగ దూడను ఆవు వద్దకు వదిలాడు. దూడను ప్రేమగా ఆవు నాకుతూ, తన ప్రేమను పాలధారగా మార్చింది. పాలు చెపుకు రాగానే దూడను తప్పించి పాలు పితికాడు సింహాచలం. పాలు పితికినప్పుడు తన తల్లి వైపే దూడ చూస్తుంది. ఆ సంఘటన చూసిన రచయిత మనసు విలవిలలాడింది.

దూడ విషయంలో తన పద్ధతి మానుకోమని సింహాచలం కి చెప్పినా వినలేదు. (ఆడ)పెయ్యి అయితే నా పాల వ్యాపారానికి పనికొచ్చేది. ఈ దూడ మగ గోడ్డు. ట్రాక్టర్లు వచ్చాక దీనికి పొలం పని లేదు. గడ్డిపరకలు తిని బతుకుతాది లేదంటే అది చస్తాది అని సమాధానం ఇచ్చాడు సింహాచలం. ఆ మాటలు అర్థం చేసుకున్నట్లు దూడ అతని వైపే చూస్తుంది. అప్పుడు రచయిత హృదయము చెమ్మగిల్లింది. ఎక్కడ ఎన్ని కాఫీలు తాగిన సింహాచలం పోసిన పాలు తో చేసిన కాఫీకి సాటి రాలేదు.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ఇంకొక రోజు ఉదయంనే రచయిత సింహాచలం సింహాచలం పాలు ఇస్తాడని అతని ఆవు వద్దకు వెళ్ళగా, ఆవు పాలు ఇవ్వడం లేదని తన్నుతుందని దానిని తిడుతూ ఆవు కడుపు కింద మోచేత్తో పొడుస్తున్నాడు సింహాచలం. అనుమానం వచ్చి దూడ ఏదని అడగగా "రేతిరి సచ్చిపో నాది బాబూ! అందుకే ఇది ఇట్టా గింజుకుంటుంది"(పుట 228) మరోసారి మరోసారి ఆవు కడుపు కింద పొడుస్తూ సింహాచలం చెప్పాడు. దూడల్ని ఈ విధంగా చంపేస్తుంటే పెయ్యల్ని( ఆడ) జతకట్టించడం ఎలా? అని రచయిత ప్రశ్నించగా" సూలు కట్టేందుకు,పాలు ఇచ్చేందుకు ఇండీషన్లు వచ్చాక ఇక దూడతో పనేటి బాబు"( పుట 228)అని సింహాచలం అన్నాడు. సింహాచలం అన్న మాటలు విని రచయితకు(సగటు మనిషికి) నిద్ర దూరం అయింది. మానవ స్వార్ధము ప్రకృతిలోని సహజత్వానికి అడ్డుపడుతుందని ఆలోచించాడు. నా బిడ్డను అంటే దూడను చంపిన దోషులు ఎవరు? అని ప్రశ్నిస్తున్న ఆ ఆవుకి సమాధానం మాత్రం దొరకలేదు. గ్రామీణ జీవన విధానము, మానవ స్వార్ధము ఈ కథలో చక్కగా విశ్లేషించబడ్డాయి.

**3.3 ప్రవాహం కథ**

ఈ కథను దాసరి రామచంద్రరావు రచించారు ఎన్.కె.బాబు సంపాదకత్వం వహించిన "కథా పరిమళాలు" అనే కథా సంకలనంలో ఈ కథ ప్రచురితమైంది.

3.3.1 ముఖ్య పాత్రలు

జగన్నాధము

నారాయణ

3.3.2 విశ్లేషణ:

సాయంత్రం ఆరు గంటల సమయం అప్పుడు జగన్నాథము ఆటో కోసం రణస్థలం జాతీయ రహదారి దగ్గరకు వచ్చాడు. అతడు లూప్ లైన్ వెళ్లాలి. ఆటోలో మాత్రమే వెళ్లాలని తెలుసుకున్నాడు. తోట పాలెం వెళ్లే ఆటోలో కూర్చున్నాడు. ఎంతసేపటికి ఆటో డ్రైవర్ ఆటో తీయడం లేదు. జగన్నాథం తల్లికి ఆరోగ్యం బాగోలేదు. వైజాగ్ లో హాస్పిటల్లో ఉంది. చేతిలో ఉన్న డబ్బు ఖర్చు పెట్టేశాడు జగన్నాధం. డబ్బు కోసము తన బావ వద్దకు బయలుదేరాడు. తన భార్య దెప్పి పొడుపులు మనిషి. ప్రతిసారి తనను దెప్పి పొడిచినా మౌనంగా ఉండేవాడు. ఆటోలో కూర్చున్న జగన్నాథం ఆలోచిస్తూనే ఉన్నాడు. తోటపాలెం వెళ్లే దారిలోని గ్రామాల ప్రజలు ఆటో నిండా ఎక్కారు. రాత్రి 7:00 అయినా ఆటో ఇంకా తీగిపోవడంతో జగన్నాధం సహనం కోల్పోయాడు. ఆ శ్రమజీవుల చె మట. అందరి ఒంటికొంపు, నోటి కంపులతో జగన్నాధము ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. ఆటో డ్రైవర్ నారాయణ జగన్నాధానికి తన సీటు పక్కన కూర్చోబెట్టాడు. నారాయణ తోట

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

పాలెం... తోట పాలెం.... అని అరుస్తున్నాడు. జగన్నాదానికి కోపం, చిరాకు వచ్చినప్పటికీ ఏమీ అనలేదు. కొంతసేపటికి ఆటో నిండిన తర్వాత ముందుకు కదిలింది. ఆటోలో కూర్చున్న ఆయా గ్రామాల నుంచి పనికి వచ్చిన ఆడవాళ్లు రకరకాల కబుర్లు చెప్పుకున్నారు. "నాయనా గాలి ఆడడం లేదు తీయవా బండి" అంది ఒక ఆమె "ఓసి ఇదొచ్చేసిందని తీసేయాలి గావాల ఆటో" మరొకామె (పుట 65) ఈ విధంగా ఆటోలో ఆడవారు వారి జీవనస్థితి గతుల గురించి మాట్లాడుకున్నారు. ఆటో డ్రైవర్ నారాయణ తల్లికి అనారోగ్యము. ఆమె మందుల కోసం 5000 రూపాయలు ఖర్చయిందని, ఫైనాన్స్ వాడాడని ఈ ఆటోఅతనికి ఆధారమని జగన్నాథం కి అర్థమైంది. ఇప్పుడు నారాయణ మీద జగన్నాధంకి కోపం లేదు. ఆటోలో ఆలుమగలు వాదించుకుంటుండగా ఊరి చివర దిగాల్సిన జగన్నాథం ఒక్కడే మిగిలాడు. చివరికి తన బావ జగన్నాధానికి ఇవ్వాల్సిన డబ్బు చేతిలో పెట్టగానే నిద్రలోకి జారిపోయాడు.ముందు రోజు రాత్రి దారిలో దాటి వచ్చిన నాగ పాలెంగెడ్డ ......ఆ ప్రవాహంలో ఆటోలోని అందరూ కొట్టుకుపోతున్నట్లు..... తుళ్ళిపడి లేచాడు జగన్నాథం. రణస్థలం... రణస్థలం ....అని నారాయణ కేకలు వినిపిస్తున్నాయి.

ఈ ప్రవాహం కథలో గ్రామీణ వాతావరణము, వివిధ గ్రామాలలోని ప్రజల మధ్య ఆత్మీయతలు, దెప్పి పొడుపులు, కలహాలు మొదలగునవి రచయిత బాగా వర్ణించడం జరిగింది.

**4. ఉపసంహారం:**

*తెలుగు సాహిత్య వికాసానికి కథా సంకలనాల ఆవశ్యకతను చాటి చెప్పడానికి ఈ పరిశోధన తోడ్పడుతుంది.

* ఎన్. కె. బాబు కథా సంకలనాలలోని వస్తు వివేచనాన్ని ఈ పరిశోధన తెలియజేస్తుంది.

*భిన్న ఇతివృత్తములు కలిగిన కథలను సేకరించి కథా సంకలనాలుగా ప్రచురించి, పాఠకులకు చక్కని కథా సాహిత్యాన్ని, మానసిక ఆనందాన్ని అందించారనే విషయం పరిశీలించబడింది.

* ఆప్యాయతలు, కలహాలు, కలుపుగోలుతనము, శారీరక శ్రమ మొదలగు అంశాలు గల గ్రామీణ జీవన విధానము ఎన్ కె. బాబు కథా సంకలనాలలో చక్కగా విశ్లేషించబడింది.

**5. పాద సూచికలు:**

1. వేరుముక్క కథ, పుట 193
2. వేరుముక్క కథ, పుట 194
3. వేరుముక్క కథ , పుట 198

4 దోషి కథ , పుట 228

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

5 ప్రవాహం కథ పుట 65

**ఉపయుక్త గ్రంథసూచి**

బాబు, ఎన్. కె. *కథా కుసుమాలు.* ఎన్.కే. పబ్లికేషన్స్, 2024.
బాబు, ఎన్. కె. *కథా పున్నమి.* ఎన్.కే. పబ్లికేషన్స్, 2026.
బాబు, ఎన్. కె. *కథా పరిమళాలు.* ఎన్.కే. పబ్లికేషన్స్, 2023.
బాబు, ఎన్. కె. *కథా లోగిలి.* ఎన్.కే. పబ్లికేషన్స్, 2025.
బాబు, ఎన్. కె. *కథా సౌరభాలు.* ఎన్.కే. పబ్లికేషన్స్, 2022.
శాస్త్రి, ద్వా. నా. *తెలుగు సాహిత్య చరిత్ర.* ప్రతిభ పబ్లికేషన్స్, 1998.